

తెలంగాణ టుడే

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 269 మంగళవారం 3 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా లాహోర్

సోమవారం ఉదయం ఏక్యూఐ 530గా నమోదు
గుజ్రన్‌వాలా, ఫైసలాబాద్‌లోనూ తీవ్ర కాలుష్యం
కాలుష్యంతో పాకిస్థానీయుల ఆయుర్దాయం 3.9 ఏళ్లు తగ్గే ప్రమాదం

2



హెచ్-1బీ, ఎల్-1 వీసాల పాడిగింపు

నిబంధనల మార్పునకు ట్రంప్ సర్కార్ ప్రతిపాదన

వీసా పొడిగింపు దరఖాస్తులను మళ్లీ మొదటి నుంచి పరిశీలించాలని నిర్ణయం
మోసాలను అరికట్టేందుకే కొత్త విధానమని చెబుతున్న అమెరికా
ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ దశలో ఉన్న ఈ ప్రతిపాదన



2

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. - మిగతా2లో

మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్లు మంజూరు



2

రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయింపు
పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
ఫేజ్-2 అధ్యయనాలు, సర్వేలకు నిధుల వినియోగం
శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో అనుసంధానం ప్రతిపాదన
ఎయిర్‌పోర్టు నుంచి పాతబస్తీ వరకు.. మెట్రో రెండో దశకు ఊతం

మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన



తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి అడిగినా నియోజక వర్గానికి నిధులు రావడం లేదని - మిగతా2లో

తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. - మిగతా2లో



2

హరీశ్‌రావు పై మరిన్ని సెక్షన్లతో కొత్త ఎఫ్ఐఆర్

హరీశ్‌ను ఏ1గా, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏ2గా చేర్చిన పోలీసులు
హైకోర్టు ఆదేశాలతో పంజాగుట్ట నుంచి సిద్దిపేటకు కేసు బదిలీ
పాత ఎఫ్ఐఆర్ కంటే అదనంగా పలు సెక్షన్ల కింద కేసు నమోదు

ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్



2

జనగణనలో ఓబీసీ కులగణనపై తీర్మానం చేయాలని విజ్ఞప్తి
ఆదివాసీల మతానికి ప్రత్యేక కాలమ్ చేర్చాలని సూచన

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల తరలింపులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరాను విస్తరించాలని సూచించారు. నిర్మాణ పనులు, పార్కులు, గ్రీనరీ నిర్వహణ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ గ్రీన్ వాటర్ సరఫరాను పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు, నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ కోసం అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనాలు నిలిచిపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పక్కా ప్రణాళికలతో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్ రెడ్డి ఆవేదన

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి. గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యల పై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

హరీశ్‌రావు పై మరిన్ని సెక్షన్లతో కొత్త ఎఫ్ఐఆర్

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్‌రావుపై సిద్దిపేట పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో హరీశ్‌రావును మొదటి నిందితుడుగా (ఏ1), టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును రెండో నిందితుడిగా (ఏ2) చేర్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి సిద్దిపేటకు బదిలీ చేసి, ఇక్కడ కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం గమనార్హం. సిద్దిపేటకు చెందిన వ్యాపారవేత్త చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. మరణించిన రైతుల కుటుంబాలకు తాను ఆర్థిక సాయం అందిస్తుండటంతో, తన పట్ల పెరుగుతున్న ప్రజాదరణను చూసి హరీశ్‌రావు కక్ష పెంచుకున్నారని చక్రధర్ గౌడ్ ఆరోపించారు. మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ద్వారా తనను బెదిరించి, అక్రమ కేసుల్లో ఇరికించేందుకు కుట్ర పన్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పాటు తన భార్య ఫోన్లను కూడా ట్యాప్ చేశారని, ఈ విషయాన్ని యాపిల్ సంస్థ పంపిన హెచ్చరిక సందేశాలు ద్వారా గుర్తించానని ఆయన వివరించారు. ఈ వ్యవహారంపై చక్రధర్ గౌడ్ తొలుత 2024 డిసెంబర్ 1న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లగా, అనంతరం కేసును సిద్దిపేటకు బదిలీ చేసి కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీసులు పాత ఎఫ్ఐఆర్‌లోని అంశాలతో పాటు మరిన్ని అదనపు సెక్షన్లను ఈ కేసులో చేర్చారు. ఐపీసీ సెక్షన్లు 120బీ, 386, 409, 506, 419, 420, 467, 406 రెడ్ విత్ 34తో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 66డీ కింద హరీశ్‌రావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్

జాతీయ జనగణనలో ఓబీసీల కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాశారు. ఓబీసీ కులగణనతో పాటు, ఆదివాసీల మతాన్ని నమోదు చేసేందుకు కూడా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం ప్రయో జనాలు అందడం లేదని కవిత తన లేఖలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభా పై చట్టబద్ధమైన, అధికారిక గణాంకాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆమె అభిప్రాయపడ్డారు. కులాల వారీగా లెక్కలు తేలితేనే వారికి సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంస్కృతి, ప్రకృతి ఆరాధనను దృష్టిలో ఉంచుకుని జనగణనలో వారి మతాన్ని నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తీర్మానాలను ఆమోదించాలని కవిత కోరారు.

మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్లు మంజూరు

హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది. నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి. రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం-కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట తో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు. మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా లాహోర్


పాకిస్థాన్‌లోని లాహోర్ నగరం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. సోమవారం ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య నమోదైన గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 530కి చేరింది. గాలిలో అత్యంత సూక్ష్మమైన పీఎం 2.5 కాలుష్య కణాల సాంద్రత క్యూబిక్ మీటరుకు 343 మైక్రో గ్రాములుగా నమోదైంది. ఐక్యూఎయిర్ ప్రపంచ నగరాల కాలుష్య ర్యాంకింగ్స్‌లో లాహోర్ అగ్రస్థానంలో నిలిచినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ జాబితాలో ఈజిప్టు రాజధాని కైరో 226 ఏక్యూఐతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ నగరాల్లోనూ వాయు కాలుష్యం తీవ్రంగా ఉంది. లాహోర్ తర్వాత గుజ్రన్‌వాలా 475, ఫైసలాబాద్ 435, ముల్తాన్ 280, సియాల్‌కోట్ 241 ఏక్యూఐతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. బహావల్‌పూర్ 180 ఏక్యూఐతో ఏడో స్థానంలో ఉంది. ప్రావిన్స్‌లో వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టే ఘటనలు పెరగడంతో గాలి నాణ్యత మరింత దిగజారుతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌లో వాయు కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయం సగటున 3.9 ఏళ్లు తగ్గుతోందని పాకిస్థాన్ ఎయిర్ క్వాలిటీ ఇనిషియేటివ్ నివేదిక వెల్లడించింది. ఏటా సుమారు 1.28 లక్షల మంది అకాల మరణాలకు కాలుష్యం కారణమవుతోందని అంచనా వేసింది. కాలుష్యం వల్ల దేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 6.5 శాతానికి సమానమైన ఆర్థిక భారం పడుతోందని తెలిపింది. లాహోర్‌లో కాలుష్యానికి ఎక్కువకాలం గురైతే ఆయుర్దాయం ఏడేళ్ల వరకు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 'పాకిస్థాన్ వాయు కాలుష్యాన్ని ఆవిష్కరిస్తూ.. ఆరోగ్య ప్రమాదాలు, కారణాలు, పరిష్కారాలపై జాతీయ నివేదిక' పేరుతో రూపొందించిన అధ్యయనం కరాచీ, ఇస్లామాబాద్, రావల్పిండి, లాహోర్, పెషావర్ నగరాల్లో కాలుష్య పరిస్థితులను విశ్లేషించింది. లాహోర్‌లో పీఎం2.5 కాలుష్యానికి ప్రధాన కారణం రవాణా రంగమని నివేదిక పేర్కొంది. పరిశ్రమల వాటా 28 శాతం, ఇటుక బట్టీల వాటా 17 శాతంగా ఉన్నట్లు తెలిపింది. శీతాకాలంలో వాతావరణ పరిస్థితులు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయని వివరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచించిన వార్షిక పీఎం2.5 పరిమితి క్యూబిక్ మీటరుకు 5 మైక్రోగ్రాములు కాగా, లాహోర్‌లో వార్షిక సగటు స్థాయి 110 మైక్రోగ్రాములకు మించి నమోదవుతోంది.

హెచ్-1బీ, ఎల్-1 వీసాల పొడిగింపు నిబంధనల మార్పునకు ట్రంప్ సర్కార్ ప్రతిపాదన

అమెరికాలో పనిచేస్తున్న భారతీయ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే కీలక ప్రతిపాదనను ట్రంప్ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. హెచ్-1బీ, ఎల్-1 వంటి నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల పొడిగింపు ప్రక్రియను కఠినతరం చేసేలా కొత్త నిబంధనలను రూపొందించింది. దీనివల్ల ముఖ్యంగా భారతీయ టెకీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అమెరికాలో 'డిఫరెన్స్ టు ప్రయర్ డిటర్మినేషన్స్' (గత ఆమోదాలను గౌరవించడం) అనే విధానం అమల్లో ఉంది. దీని ప్రకారం ఒక ఉద్యోగికి గతంలో వీసా మంజూరై, అవే పరిస్థితుల్లో (అదే కంపెనీ, అదే ఉద్యోగం) పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకుంటే, ఇమ్మిగ్రేషన్ అధికారులు సాధారణంగా ఆమోదం తెలుపుతారు. అయితే, ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని అమెరికా హోంలాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్ఎస్) ప్రతిపాదించింది. ఈ కొత్త రూల్ అమల్లోకి వస్తే, ప్రతి వీసా పొడిగింపు దరఖాస్తును ఒక కొత్త పిటిషన్‌గా పరిగణించి, మొదటి నుంచి పూర్తిస్థాయిలో పరిశీలిస్తారు. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) గణాంకాల ప్రకారం.. 2024 ఆర్థిక సంవత్సరంలో వీసా పొడిగింపు పొందిన హెచ్-1బీ లబ్ధిదారులలో 79 శాతం మంది భారతీయులే ఉన్నారు. ఈ నేపథ్యంలో కొత్త నిబంధనల ప్రభావం అత్యధికంగా వారిపైనే పడనుంది. ఈ మార్పు వల్ల ఏటా దాదాపు 2,08,000 పిటిషన్లపై ప్రభావం పడుతుందని, అదనంగా 6,000 దరఖాస్తులకు 'రిక్వెస్ట్ ఫర్ ఎవిడెన్స్' (ఆర్ఎఫ్ఈ) జారీ కావొచ్చని డీహెచ్ఎస్ అంచనా వేసింది. దీనివల్ల వీసా ప్రాసెసింగ్ సమయం సగటున 64 రోజులు ఆలస్యం అవుతుంది. హెచ్-1బీ వీసాల విషయంలో మోసాలు, నిబంధనల ఉల్లంఘనలు పెరిగాయని, వాటిని అరికట్టేందుకే ఈ మార్పులు తెస్తున్నామని డీహెచ్ఎస్ వాదిస్తోంది. పాత విధానం వల్ల దరఖాస్తుదారుడికి బదులుగా, తిరస్కరించడానికి గల కారణాలను నిరూపించుకోవాల్సిన భారం ఇమ్మిగ్రేషన్ అధికారిపై పడుతోందని పేర్కొంది. అయితే, ఈ మార్పు వల్ల ఉద్యోగులు, కంపెనీలు తమ భవిష్యత్ ప్రణాళికల విషయంలో అనిశ్చితికి గురవుతారని కూడా అంగీకరించింది.

సంపాదకీయం

విశ్వనాథ సమగ్ర దర్శనానికి 'జెన్ జీ' కళ్ళద్దాలు చాలవేమో!



'వివిధ' సాహిత్య వేదికలో యువ రచయిత ప్రసాద్ సూరి కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి నవలలపై చేసిన విశ్లేషణ చదివాను ('ఆధునిక యుగపు ప్రాచీన కథకుడు: 26.10.2026). విశ్వనాథ వారి రచనా వైభవాన్ని ప్రశంసిస్తూనే, ఆయన దృక్పథాన్ని, భాషను, తాత్వికతను ఆధునిక కొలమానాలతో---ముఖ్యంగా పాశ్చాత్య పాప్-కల్చర్ దృష్టితో---అర్థం చేసుకునే ప్రయత్నం ఆ వ్యాసంలో కనిపించింది. "చదువుతూ ఆయన్ను నిందాస్తుతి చేస్తూనే ఉన్నాను" అని వ్యాసకర్త స్వయంగా చెప్పుకున్నట్లుగానే, ఆ వ్యాసంలో ఒకింత సందిగ్ధత, పాక్షిక అవగాహన కనిపించాయి. ఒక కాలపు రచయితను మరో కాలపు పాఠకుడు అంచనా వేసేటప్పుడు దొర్లే సహజమైన పొరపాట్లను సాహిత్య విమర్శ కోణం నుండి పరిశీలించాలి.వ్యాసకర్త విశ్వనాథ వారు చెప్తుంటే ఇతరులు రాసేవారని, అది ప్రాచీన వ్రాయసకాళ్ల పద్ధతి అని పేర్కొన్నారు. విశ్వనాథ అనుసరించిన ఉక్తలేఖనం అలాగే 'పులిమ్రుగ్గు' నవలను ప్రస్తావిస్తూ, "వీటిని చారిత్రక నవలలుగా అస్సలు పరిగణించకూడదు, తనకి నచ్చిన కథ రాసుకున్నారు, అచ్చంగా కాశీమజిలీ కథల్లాగే చదవాలి" అనడం విశ్వనాథ వారి చారిత్రక నవలా నేపథ్యాన్ని విస్మరించడమే. విశ్వనాథ వారు 'పురాణవైరి గ్రంథమాల' రాయడానికి ఆ నాటి వలసవాద చరిత్ర రచనా విధానం ఒక ప్రధాన కారణం. బ్రిటిష్ చరిత్రకారులు భారతీయ పురాణాల్లోని రాజవంశాల కాలాన్ని కుదించి రాశారనే బలమైన అభిప్రాయంతో, పురాణాల ఆధారంగా చరిత్రను పునర్నిర్మించాలనే ఉద్దేశంతో ఆయన ఆ నవలలు రాశారు. ఆయన ఎంచుకున్న చారిత్రక ఆధారాలతో మనం ఏకీభవించకపోయినా, ఆ రచనల వెనుక ఒక నిర్దిష్ట మైన సైద్ధాంతిక లక్ష్యం ఉందనేది వాస్తవం. ఆయన ధర్మాధర్మ విశ్లేషణలను "ఓపిగ్గా భరించాలి" అనడం నేటి తరం పాఠకుల అభిరుచిలో వచ్చిన మార్పు సూచిస్తుంది. కథా వేగానికి ప్రాధాన్యమిచ్చే ఆధునిక పాఠకులకు ఆ తాత్విక చర్చలు భారంగా అనిపించవచ్చు కానీ, ఆ విశ్లేషణలే విశ్వనాథ రచనా శైలికి ఆధారం.'చెలియలికట్ట' నవలలోని సంభాషణలను ఉటంకిస్తూ, విశ్వనాథ వారు ' (జాతి స్వచ్ఛత) గురించి రాశారని వ్యాసకర్త అభిప్రాయపడ్డారు. ఇక్కడ పాశ్చాత్య ప్రపంచంలోని 'రేసిజం' (జాతి వివక్ష) అనే భావనను, నాటి భారతీయ సాంప్రదాయంలోని వర్ణ వ్యవస్థ ప్రస్తావనను ఒకే గాటన కట్టడం చారిత్రక తప్పిదమవుతుంది. విశ్వనాథ ఆ నవలలో సంప్రదాయ కుటుంబ వ్యవస్థ, వివాహ బంధం, సంయమనం లేని వ్యక్తిగత స్వేచ్ఛ వల్ల వచ్చే పరిణామాలను తన దృక్కోణం నుండి చర్చించారు. అంతేకాక, ఒక నవలలో పాత్రల స్వభావాన్ని బట్టి వచ్చే సంభాషణలను ఆ నాటి సామాజిక పరిస్థితుల నుండే చూడాలి తప్ప, నేటి సమకాలీన పదజాలంతో కొలవడం సాహిత్య విమర్శలో సరైన పద్ధతి కాదు."తన రచనలు భవిష్యత్ తరాల వాళ్ళు చదవకుండా గ్రాంథికంలో రాసి ఆయనే జాగ్రత్తపడ్డాడు. వాటిని సులభ వ్యవహారికంలోకి మార్చే ప్రయత్నం వారి వారసులు చేస్తారనైతే అనుకోవడం లేదు" అనే వ్యాఖ్యలో రచయిత శైలి పట్ల అసహనం కనిపిస్తోంది. విశ్వనాథ నవలల్లో వాడింది కఠిన గ్రాంథికం కాదు, కథా కాలానికి తగిన గాంభీర్యాన్ని ఇచ్చే ప్రౌఢ వ్యవహారిక శైలి. ఏ రచయితకైనా భాషా శైలి అనేది వారి సొంత ముద్ర. షేక్స్‌పియర్ ఇంగ్లీషు కష్టంగా ఉందని దాన్ని నేటి వాడుక భాషలోకి మార్చితే ఆ నాటకాల గాంభీర్యం దెబ్బతింటుంది. అలాగే విశ్వనాథ వారి వాక్య నిర్మాణంలోనే ఆ పాత్రల జీవం, ఆ కాలానికి చెందిన వాతావరణం ఉంటాయి. పాఠకుడే రచయిత శైలికి అలవాటు పడాలి కానీ, క్లాసిక్ రచనలను సులభ వ్యవహారికంలోకి మార్చాలనుకోవడం ఆ రచనల మూల స్వరూపాన్ని దెబ్బతీయడమే అవుతుంది. కేవలం పాత పద్ధతిని అనుకరించడం కాదు; అది ఆయన చిత్తైకాగ్రతకు, ధారణా శక్తికి సంబంధించిన అంశం. 'వేయి పడగలు' వంటి బృహత్ నవలనైనా, 'రామాయణ కల్పవృక్షం' లాంటి మహాకావ్యాన్నైనా మనసులోనే రూపుదిద్దుకుని, ఆశువుగా చెప్పగలగడం వెనుక నిరంతర అభ్యాసం ఉంది. దాన్ని కేవలం ఒక 'ప్రాచీన టెక్నిక్'గా మాత్రమే చూడటం ఆ రచనా ప్రక్రియ వెనుక ఉన్న మేధోశ్రమను తక్కువగా అంచనా వేయడమే.విశ్వనాథ నవలా ఎత్తుగడలను మెచ్చుకుంటూ, వాటిని పాఠకుడిని ఆకర్షించే 'ట్రిక్' అనడం, ఆయనపై ఇంగ్లీషు సినిమాల ప్రభావం ఉందేమోనని ఊహిం చడం తర్కానికి నిలవదు. విశ్వనాథ వారికి ఆంగ్ల సాహిత్యంతో గాఢమైన పరిచయం ఉన్న మాట వాస్తవమే అయినా, ఆయన కల్పనా శక్తికి ప్రధాన మూలం భారతీయ పురాణేతిహాసాలు, కథాసరిత్సాగరం వంటి ప్రాచీన వాఙ్మయం. వ్యాసకర్త 'హాహా హూహూ' నవలను ఇంగ్లీష్ యానిమేషన్ కామెడీ సిరీస్ 'బోజాక్ హార్స్‌మ్యాన్'తో పోల్చడం ఆ నవల పరిధిని కుదించడమే. 'హాహా హూహూ' కేవలం గుర్రం తల ఉన్న మనిషి వింత కథ కాదు; లండన్ వీధుల్లో పడ్డ గంధర్వుడి ద్వారా పాశ్చాత్య భౌతికవాదాన్ని, ఆధునిక విజ్ఞాన శాస్త్రపు పరిమితులను తాత్విక దృష్టితో విమర్శించిన వ్యంగ్య రచన . అంతర్లీనంగా ఉన్న ఈ తాత్విక చర్చను వదిలేసి, కేవలం గుర్రం తల ఆకారాన్ని బట్టి ఒక కార్టూన్ క్యారెక్టర్‌తో పోల్చడం సరికాదు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్

పోలీసు శాఖలో దీర్ఘకాలం పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు అధికారులను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో పనిచేయడం అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని అన్నారు. ఉద్యోగ జీవితమంతా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించిన అధికారుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయని కొనియాడారు.ఉద్యోగ విర మణ అనేది సేవలకు ముగింపు మాత్రమేనని, జీవిత ంలో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. రిటైర్ అవుతున్న అధికారులు తమ అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగిం చుకోవాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అది కారులు మహమ్మద్ అలీముద్దీన్ (ఎస్.ఐ), అహ్మద్ ఖాన్ (ఏర్ఎస్ఐ) లను జిల్లా ఎస్పీ గారు శాలువా



కప్పి, జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలతో ఘనం గా సత్కరించి వారి సేవలను అభినందించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు కూడా శుభాకాం క్షలు తెలియజేస్తూ, ఉద్యోగ కాలంలో అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అధి కారులు మాట్లాడుతూ.. పోలీసు శాఖలో పనిచేసిన ప్రతి రోజు తమ జీవితంలో ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్నారు. తమ సేవా కాలంలో సహకరించిన జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బ ంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖలో



పనిచేసే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.
అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.
ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్, జాయింట్ సెక్రటరీ Nasir Khan Asi jagityal town Nayee mmuddin praja Telangana Tv reptor SHAHID ALi Jagityal District Division reporter

భాభా వారసత్వం - మన బాధ్యత

డిగ్రీలు పొందినవారు మాత్రమే కాదు, సంస్థలను నిర్మించేవారు కావాలి!
హోమీ జహంగీర్ భాభా కేవలం భౌతిక శాస్త్రాన్ని అభ్యసించలేదు; ఒక దేశ శాస్త్రీయ భవిష్యత్తుకు పు నాది వేశారు.

-భాభా అనుసరించిన విధానం ఏమిటి?

ప్రతిభను దేశానికి తిరిగి తీసుకురావడం: విదేశాల్లో పనిచేస్తున్న భారతీయ శాస్త్రవేత్తలకు భాభా స్వయంగా లేఖలు రాసి, భారతదేశానికి తిరిగి వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.
ఆయన సందేశం ఎంతో శక్తివంతమైనది:
'రండి, మన దేశాన్ని మనమే నిర్మిద్దాం!"
నేటి ముస్లిం విద్యార్థులు దీని నుంచి నేర్చుకోవాల్సిన పాఠం ఏమిటి?
మనం వైద్యులను, ఇంజినీర్లను తయారు చేస్తున్నాం. అయితే మనల్ని మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి.
- భౌతిక శాస్త్రంలో ఎంతమంది పరిశోధకులను తయారు చేస్తున్నాం?
- క్యాన్సర్ ఆసుపత్రుల్లో పెరుగుతున్న అవసరం ఉన్న మెడికల్ ఫిజిక్స్ రంగంలోకి ఎంతమంది ముస్లిం విద్యార్థులు ప్రవేశిస్తున్నారు?
- న్యూక్లియర్ మెడిసిన్, రేడియేషన్ సేఫ్టీ, పరిశోధన మరియు అభివృద్ధి (R&D) ప్రయోగశాలల్లో మన స్థానం ఏమిటి?
మనం ఉద్యోగాల కోసం వెతికే వారిని తయారు చేస్తు న్నాం. కానీ భాభా ఉద్యోగాలు కల్పించే సంస్థలను, పరిశోధనా కేంద్రాలను నిర్మించారు.
భవిష్యత్తు కోసం మన కార్యాచరణ ప్రణాళిక
1. కెరీర్ పట్ల కొత్త ఆలోచనా విధానం
వీడీడీూ మాత్రమే వైద్య రంగంలో ఉన్న ఏకైక మార్గం కాదని మన పిల్లలకు తెలియజేయాలి.

-ఉదాహరణకు:

మెడికల్ ఫిజిసిస్ట్ (Medical Physicist): క్యాన్సర్ ఆసుపత్రుల్లో అత్యంత కీలకమైన నిపుణుడు.
BSc Physics + MSc Medical Physics R మంచి వృత్తిపరమైన అవకాశాలు, ఆర్థిక స్వావలంబనతో పాటు మానవాళికి సేవ చేసే అవకాశం.
2. మూడు స్థాయిల్లో కార్యాచరణ ప్రణాళిక
పాఠశాల స్థాయి (School Level):
భౌతిక శాస్త్రాన్ని కేవలం బట్టీ పట్టే పాఠ్యాంశంగా కాకుండా, ప్రయోగాత్మక అనుభవంగా మార్చాలి. భాభా లాగే పిల్లల్లో ప్రశ్నించే తత్వం, విమర్శనాత్మక ఆలోచన, పరిశోధనా ఆసక్తిని పెంపొందించాలి.
కళాశాల స్థాయి (College Level):
ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధనా సంస్కృతిని అభివృద్ధి చేయాలి. TIFR, CCMB హైదరాబాద్, BARC వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో వేసవి పరిశోధనా కార్యక్ర మాలకు మన విద్యార్థులను ప్రోత్సహించాలి.
ఇదంతా ఒక చిన్న ఈ-మెయిల్‌తో కూడా ప్రారంభం కావచ్చు.

-సమాజ స్థాయి (Community Level):

ఒక ముస్లిం సైన్స్ ఫౌండేషన్ (Muslim Science Foundation) స్థాపించాలని మనం కలలు కనాలి.
జకాత్ నిధులను కేవలం విద్యార్థుల ఫీజుల చెల్లింపు లకే పరిమితం చేయకుండా, శాస్త్రీయ ప్రయోగశాలల స్థాపనకు, పరిశోధన చేయాలనుకునే ప్రతిభా వంతు లైన విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందించడానికి కూడా వినియోగించాలి.

-ముందుకు సాగాల్సిన మార్గం

భాభా దృష్టిలో విజ్ఞానశాస్త్రం అంటే అత్యుత్తమ ప్రతిభ, నాణ్యత, నిరంతర కృషి. సాధారణ స్థాయితో సరిపెట్టుకునే మనస్తత్వానికి అందులో చోటు లేదు. ఇకపై కేవలం పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులను తయారు చేయడమే మన లక్ష్యం కాకూడదు.
ఆలోచనాపరులను, ఆవిష్కర్తలను, పరిశోధకులను, సంస్థలను నిర్మించగల నాయకులను తయారు చేయాలి.
వారే మన సమాజానికి, మన దేశానికి శాస్త్రీయ భవి ష్యత్తును నిర్మించగలరు.
డిగ్రీలు పొందడం మన లక్ష్యం కాకూడదు... పరిశో ధనా సంస్థలను నిర్మించడం మన లక్ష్యం కావాలి!



ముబష్షిర్ ఆజమ్ (Mubashir Azam)

కోరుట్ల నియోజకవర్గంలో ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేసినకల్వకుంట్ల కుటుంబం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

జువ్వడి కృష్ణారావు

కోరుట్ల నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే కల్వ కుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే ఆయన తండ్రి కల్వ కుంట్ల విద్యాసాగర్ రావు ఇద్దరు ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేశారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు నియోజ కవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఈరోజు సందర్శించి ఆసుపత్రి వైద్య బృందం సిబ్బంది రోగులతో మాట్లాడారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజ కవర్గంలో ఆసుపత్రులకు స్థానిక ఎమ్మెల్యే చైర్మన్గా ఉంటారని కోరుట్ల నియోజకవర్గంలో గతంలో తండ్రి ఇప్పుడు కొడుకు బాధ్యత రహితంగా వ్యవహరించి పేద ప్రజలకు సరైన వైద్యం అందకుండా సైంధవ పాత్ర పోషించారని పేదలకు అన్యాయం చేశారని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిని 2023 ఎన్నికల సందర్భంగా నిర్మాణం పూర్తి చేయకుండానే హడావిడిగా ప్రారం భించారని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నియోజ కవర్గం పట్ల ఏమాత్రం అవగాహన లేదని అభివృద్ధి అనే పదం కల్వకుంట్లకుటుంబం డిక్షనరీలో లేదని కేవలం చుట్టపు చూపుగా నియోజకవర్గానికి వచ్చి ప్రచారం కోసం నాలుగు మాటలు మాట్లాడి తిరిగి హైదరాబాద్ వెళ్తాడు అని అన్నారు గతంలో బుగ్గారం నియోజకవర్గం శాసనసభ్యులుగా ఉన్న దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు హయాంలో అభివృద్ధి చేశామని ఆ తర్వాత రేవంత్ రెడ్డి నాయ కత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ సమయంలోనే ప్రజలు అభివృద్ధిని చూస్తు న్నారని టీఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గం తి రోగమన దిశగా వెనక్కి వెళ్లిందని కృష్ణారావు



విమర్శించారు పట్టణంలో ఉన్న ఆసుపత్రిలో భి ఆరెస్ అధికారం లో ఉన్నప్పుడు కేవలం 7గురు డాక్టర్ లు ఉండగా కాంగ్రెస్ అధికారం లోకివచ్చాక 13ని నియ మించమని అప్పుడు 5000నుండి 6000ఓపి సేవలు నెలవారీ గా ఉండగా ఇన్ పెషేంట్ లు 500ఉండగా డెలివరి లు 40మాత్రమే జరిగేవి అని 2023లో కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ప్రతి నెల 100 డెలివరీ సేవలు అందుచున్నాయని అన్నారు అలాగే ఓపి సేవలు తొమ్మిది నుంచి పదివేల వరకు ఆసు పత్రిలో అందిస్తున్నారని అన్నారు 7000 ఒక 100 పేషెంట్లకు సేవలందించడం జరిగిందని అక్టోబర్ నెలలోనే 108 మంది కి ఆసుపత్రిలో డెలివరీ సేవలు అందించార ని అన్నారు ఊపి సేవలు 10189 మందికి అందించారని ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అయిన 1100 మందికి సేవలందించారని గర్భవ తులు బయట స్కానింగ్ లోకి వెళ్లకుండా ఆసుపత్రుడు ఉన్న 52 మందికి స్కానింగ్లు ఉచితంగా చేశానని గుర్తు చేశారు 230 మందికి తీసారని ఒక అక్టోబర్ నెలలోనే 895 మంది డయాలసిస్ సేవలు వినియో గించుకున్నట్లు తెలిపారు రక్త పరీక్షలు టీ హబ్ ద్వారా సుమారుగా 17వేల మందికి చేయడం జరిగిందని అన్నారు ఇంకా మెరుగైన సేవలు అందించాలనె సంకల్పంతో తాము ప్రభుత్వానికి విన్నవించామని అదేవిధంగా వైద్య సిబ్బందిని కూడా నియమించేలా సంబంధిత మంత్రి ఇతర ఉన్నతాధికారులతో నిరం తరం సంప్రదిస్తున్నామని అన్నారు ఈ కార్యక్ర మంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్లపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ఇతర కౌన్సిలర్లు రిజ్వాన్ పాషా మేడిపల్లి శేఖర్ రెడ్డి రహీం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

హాస్పటల్లో పనిచేసిన మహిళ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనం ఇప్పించిన

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ

నవంబర్ 2



కూకట్ పల్లి నియోజకవర్గం లోని హౌసింగ్ బోర్డ్ లో విశిష్ట హాస్పిటల్ లో గత ఏడు నెలలుగా పని చేసిన వేతనం కోసం మహిళా కార్మికులు ఎంతో ఇబ్బం దులు పడ్డారు విశిష్ట హాస్పటల్ యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ మహిళా కార్మికులకు రావాల్సిన పెండింగ్ లో ఉన్న వేతనం నాలుగు 4,లక్షల 19000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో ఎవరైతే మనకు కార్మికుల పట్ల న్యాయం జరుగు తుందని తెలుసుకొని తోటి కార్మిక మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని, అతని కార్యాలయం వద్దకు వెళ్లి ఆ మహిళ కార్మి కులకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన రవి విశిష్ట హాస్పటల్ యజమాన్యం తో మాట్లాడి మహిళా కార్మికులు మొత్తం ఒక్కొక్కరికి రావాల్సిన వేతనం, జితేంద్ర ప్రసాద్ 60,000, వీరస్వామి 90,000, సాకేత్ 13000, శ్రావ్య 17000, సమత 15000, మనుష 8000, సుకన్య 40,000, నాగరాణి 55000, రేవతి 16000, జ్యోతి 18000, భాగ్యలక్ష్మి 17000, ఝాన్సీ 70,000, వేల రూపాయలు మొత్తం 4 లక్షల19000/- వేల రూపాయలు మొత్తం 12 మంది మహిళ కార్మికులకు చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. మహిళా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల కష్టజీతం ఇప్పించడంతో సహాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు పట్టభద్రుల ఓటుతో గుణపాఠం చెప్పాలి

-కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, నవంబర్ 2(తెహెల్కా న్యూస్)



కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన , సమీక్ష మరియు పత్రికా విలేకరుల సమావేశం కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ వారి నివాసం నందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ , ఖమ్మం -నల్గొండ- వరంగల్ జిల్లాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి , ఎన్నికల పరిశీలకులు తిప్పన విజయ సింహారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటు నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, గత నాలుగు వారాలుగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్లను చైతన్యపరిచారని, గత ఉప ఎన్నికల్లో మొత్తం 4,65,000 ఓట్లు నమోదు కాగా, ఈసారి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల చొరవతో ఆ సంఖ్య ఇప్పటికే 5 లక్షలు దాటిందని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో 13,780 పైచిలుకు ఓట్లు ఉండగా, 2023 అక్టోబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయిన వారికి అవకాశం కల్పించడంతో అదనంగా మరో 2 నుంచి 3 వేల ఓట్లుపెరిగి, మొత్తం 17 వేల ఓట్ల వరకు చేరే అవకాశం ఉందని అంచనా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరుద్యో గులు, విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వారిని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, సింగరేణి, ప్రైవేట్ ఉద్యోగులు, ఆర్టిజన్లకు ఎలాంటి భద్రత లేకుండా పోయిందని, అలాగే రైతులకు కరెంట్, సాగునీరు, కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి నెలకొ ందని మండిపడ్డారు. గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు లేవని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని, కేసీఆర్ తెచ్చిన గురుకుల వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మిగిలి ఉన్న ఈ కొద్ది రోజుల్లో విద్యా వంతులు, మేధావులు ఫారం-18 నింపి తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుతూ, ప్రస్తుత రాక్షస పాలనను అంతమొందించడానికి పట్టభద్రులు తమ ఓటును అస్త్రంగా వాడుతూ ఒక నిశ్శబ్ద విప్లవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి, భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వారికి ప్రజాదరణ లేదని స్పష్టం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

తక్షణ విడుదల కోసం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ

-రామ్ లీలా మైదాన్లో విజయవంతమైన నిరసనను కాంగ్రెస్ నాయకులు ప్రశంసించారు

(హైదరాబాద్ నవంబర్ 2 తెహెల్కా న్యూస్ప్రతినిధి సాగర్)

తెలంగాణ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్, తెలంగాణ – గణేష్ కుమార్ మరియు ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) తో సహా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్లో నిర్వహించిన నిరసనను విజయ వంతంగా నిర్వహించినందుకు పార్టీ నాయకత్వాన్ని అభినందిస్తూ హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటనను విడుదల చేసింది. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ అజీజ్ ఉద్దీన్, నేటి నిరసన ఘనవిజయం సాధించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ మంత్రులందరికీ, డీసీసీ అధ్యక్షుడు ఖాలిద్ సైఫుల్లాకు, యూత్ కాంగ్రెస్, సేవా దళ్, మహిళా కాంగ్రెస్ నాయకత్వానికి, పార్టీ ఎమ్మెల్యేలకు హృదయపూర్వక అభినందనలు తెలి పారు. గణేష్ కుమార్ ప్రవర్తన, భారత ఎన్నికల సం ఘం మరియు ప్రధాన ఎన్నికల అధికారి పనితీరుపై జవాబుదారీతనం కోరుతూ, తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేయడానికి ఢిల్లీలోని రామ్లలా మైదాన్లో ఈ నిరసన జరిగింది. ప్రజాస్వామ్య విలువలను, ఎన్నికల సమగ్రతను పరిరక్షించడంలో పార్టీకి ఉన్న దృఢ నిబద్ధతను ప్రతిబింబిస్తూ, ఈ ప్రదర్శనకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ ముఖ్యమైన ప్రదర్శన విజయవంతం కావడానికి తమ అంకిత భావం మరియు ఐక్యతతో దోహదపడిన నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు మద్దతు దారులందరికీ హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ హృదయ



పూర్వకంగా అభినందనలు తెలియజేశారు

తారకరామనగర్‌లో శాంతిభద్రత ల పరిరక్షణే ధ్యేయం

-సొంతనిధు లతో 11సీసీ కెమెరాలు ప్రారంభం



తెహెల్కా న్యూస్ భువనగిరి 2-11-2026

32వ వార్డు తారకరామనగర్‌లో ప్రజలకు మెరుగైన భద్రతను అం దించడానికి,అసాధారణ కార్యక లాపాలను అరికట్టడానికి ముం దడుగు వేయడం జరిగింది. వార్డులో శాంతిభద్రతలను పటి ష్టం చేయడానికి ,వరుస దొంగత నాలను అరికట్టడానికి,అనుమా నాస్పదంగా తిరిగే వ్యక్తులను కనిపెట్టడానికి సొంత నిధులతో ప్రత్యేకంగా 11 సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అత్యాధునిక సీసీ కెమెరాల ఫుటేజ్‌ని నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు అనుసంధానించడం విశేషం. దీనివల్ల నిరంతరం పోలీసుల నిఘా కొనసాగడానికి మరియు అవాం ఛనీయ సంఘ టనలను వెంటనే అడ్డుకోవడా నికి వీలవుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా 32వ వార్డు కౌన్సిలర్ బర్రె సంఘవి కరుణాకర్,స్థానిక సీఐ సంయుక్తంగా ఈ సీసీ కెమె రాల వ్యవస్థను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బర్రె సంఘవి కరుణాకర్ మాట్లాడు తూ... వార్డు ప్రజల ప్రాణ,ఆస్తు లకు రక్షణ కల్పిం చడమే మా ప్రథమ కర్తవ్యం.సొంత నిధులను వెచ్చించి ఈ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.దొంగతనాలు అసామాజిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉంటాయి అని తెలిపారు. సీఐ మాట్లా డుతూ... ఈ సీసీ కెమెరాల నిఘా ద్వారానేరాలను ముందే అడ్డుకోవ డానికి,అనుమా నాస్పద వ్యక్తులను సులభంగా గుర్తించడానికి పోలీసు శాఖకు ఎంతో సహాయపడుతుంది. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరిం చాలి అని కోరారు.

జిల్లాను కరువు జిల్లాగా ప్రకటిం చి రైతులను ఆదుకోవాలి

-ఎలిని నో ప్రభావంతో ఎండిపోతున్న వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

తెహెల్కా న్యూస్ భువనగిరి 2-11-2026




యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎలినినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా యని,దీంతో సాగు చేసిన వరి పంటలు నీరు లేక ఎండిపోతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నార ని తెలంగాణరాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య,సీపీఐ జిల్లా కార్యదర్శి యానాలదామోదర్ రెడ్డిఅన్నారు. సోమవారం సీపీఐ జిల్లాకార్యాల యంలోజరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘశీ జిల్లా ముఖ్యనాయ కుల సమావేశంలో వారు మాట్లా డుతూ.. జిల్లాలో వర్షాభావ పరి స్థితులకారణంగా పంటలు ఎండి పోయి పెట్టుబ డులు కూడా తిరి గి వచ్చేపరిస్థితి లేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పంటలు సాగు చే సిన రైతులు ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టాలపా లవుతున్నా రని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాలో క్షేత్రస్థాయిలో పంట నష్టాలపై సమగ్ర సర్వే ని ర్వహించి,యాదాద్రి భువనగిరి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఎండిపోయినవరి పంటలకు నష్ట పరిహారంఅందించాలని,పంటల సాగు కోసం చేసిన అప్పుల నుం చి రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించ డంతో పాటు భవిష్యతు లోసాగు నీటి సమస్య తలెత్తకుండా అవ సరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు సంఘశీ జిల్లా అధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో జిల్లాఉపా ధ్యక్షులు పల్లె మల్ల రెడ్డి నాయ కులు ఉట్కూరి కృష్ణ,చిన్నంమల్లే ష్,నరిగే యాదయ్య, సోలిపురం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణభవన్ నుంచిర్యాలీలో రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

తెహెల్కా న్యూస్ భువనగిరి 2-11-2026

దేశ ప్రజాస్వామ్యపరిరక్షణ,ఓటు హక్కు పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా ఇండియా కూటమి ఆధ్వ ర్యంలో న్యూఢిల్లీలో నిర్వ హించిన ఓట్ చోర్ దేశ్ బచావో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆలేరు నియోజకవర్గం నుంచి సుమారు 99 మంది కాంగ్రెస్ పార్టీ నాయ కులు,ప్రజాప్రతినిధు లు,కార్యకర్తలతో కలిసి ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుం చి ఇండియా కూటమి ఆధ్వర్యం లో నిర్వహించిన భారీ ర్యాలీలో బీర్ల అయిలయ్య పాల్గొని,ప్రజా స్వామ్య పరిరక్షణకు సంబంధిం చిన నినాదాలతో ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. అనంతరం న్యూఢిల్లీలోని చారి త్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన ఇండియా కూటమి భారీ బహిరంగ సభలో పాల్గొ న్నారు. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని ఇండియా కూటమి చేస్తున్న డి మాండ్‌కు మద్దతుగా నిర్వహిం చిన ఈ సభలో పాల్గొని తమ గళాన్ని వినిపించారు. బీర్ల అయిలయ్యమాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని,ప్రతి పౌరుడికి రా జ్యాంగం కల్పించిన ఓటు హక్కు ను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని,ఎన్నికల ప్రక్రియ పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా సాగాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఓటు చోరీ ఆరోప ణలు,ఎన్నికల వ్యవస్థలో అవకతవకలపై సమ గ్ర విచారణ జరిపి ప్రజలకు వాస్త వాలు తెలియ జేయాలని డిమాం డ్ చేశారు.ఎన్నికల సంఘం స్వ తంత్రత,విశ్వసనీయతను కాపా డాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ స్ఫూర్తి,ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపుని చ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగేలా ఎన్ని కల ప్రక్రియలో పూర్తి పారదర్శక త ఉండాలని పేర్కొన్నారు. ఆలేరు నియో జకవర్గం నుంచి సుమారు 99 మంది నాయకు లు,ప్రజాప్రతినిధులు,కార్యకర్త లు తనతో కలిసి ఢిల్లీకి చేరుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోష కరమని బీర్లఅయిలయ్య తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్ష



ణ,రాజ్యాంగ హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ఆలేరు నియోజ కవర్గ శ్రేణులు భాగస్వాములవు తాయని పేర్కొన్నారు.

ప్రజాసేవ చేసే నాయకులకే ఓటు వేయండి!

-ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా నిస్వార్థ ప్రజాప్రతినిధులను ఎన్నుకోండి

-స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే ముఖ్యం -- డాక్టర్ సిపాన గుణవతి పిలుపు

శ్రీకాకుళం, నవంబరు 2 తెహెల్కా న్యూస్ :

ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంపీటీసీ , జెడ్పీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్ల పాత్ర ఎంతో కీలకమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘ సేవకురాలు డాక్టర్ సిపాన గుణవతి పేర్కొన్నారు. సోమవారం ఆమె మీడియాత మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. రాష్ట్రంలో ఐదో తేదీన జరగనున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే, నిస్వార్థ సేవాభావం కలిగిన, విశ్వసనీయత ఉన్న నాయకులను ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి సదుపాయాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక సమస్యల పరిష్కారంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. గ్రామాల నుంచి మండల స్థాయికి, జిల్లా స్థాయి వరకు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేయడం వారి ప్రధాన బాధ్యత అని వివరించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్యకు వచ్చి హామీలు ఇచ్చే నాయకులు కాకుండా, ఎన్నికల అనంతరం కూడా ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలు పంచుకునే నాయకులను గుర్తించాలని డాక్టర్ గుణవతి సూచించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు ఇటీవల ప్రకృతి వైపరీత్యాల బారిన పడి గూడు చెదిరి, గుండె బెదిరి, వ్యవసాయ ఉత్పత్తులను కోల్పోయి నిరాశ్రయులైన ఎంతమంది బాధితులను వారు పరామర్శించారని ఆమె ప్రశ్నించారు. కురువృద్ధుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకృతి వైపరీత్యాలు ముఖ్యంగా తుఫాన్ భారీ నుంచి ప్రజలను కాపాడాలని అహర్నిశలుగా కృషి చేస్తున్న ఆయన బాధ్యత స్థానిక నాయకత్వానికి గుర్తు రాకపోవడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్థానిక ప్రాంతాలతో ప్రత్యక్ష సంబంధం లేని, ఇతర ప్రాంతాల నుంచి ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి పోటీ చేసే అతిధి నాయకుల విషయంలో ఓటర్లు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ఇతర వృత్తుల్లో నిరంతరం బిజీగా ఉండే వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తరువాత తమ వ్యాపార కార్యకలాపాలతో పాటు ప్రజాసేవకు ఎంత సమయం కేటాయించగలరు? స్థానిక ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారా? గ్రామీణ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఎంతవరకు కృషి చేయగలరు? అనే అంశాలను ఓటర్లు పరిశీలించాలని కోరారు. ఎవరైనా పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు ప్రజాసేవ చేయాలనే నిజమైన సంకల్పంతో ముందుకు వస్తే వారికి స్వాగతం పలకాలని, అయితే వారి ఆర్థిక స్థితిగతులు, పలుకుబడి, రాజకీయ ప్రభావం కాకుండా ప్రజల పట్ల ఉన్న బాధ్యత, సేవాభావం, స్థానిక సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే స్వభావం ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటు అనేది కేవలం ఒక రాజకీయ పార్టీకి వేసే గుర్తు మాత్రమే కాదు. రాబోయే ఐదేళ్లలో మన ప్రాంత అభివృద్ధి, మన పిల్లల భవిష్యత్తు, గ్రామీణ ప్రజల సంక్షేమాన్ని నిర్ణయించే ప్రజాస్వామ్య ఆయుధం.



అందువల్ల డబ్బు, ప్రలోభాలు, వ్యక్తిగత ప్రయోజనాలకు లొంగకుండా ప్రజలకు జవాబుదారీగా ఉండే నాయకులను ఎన్నుకోవాలి. మన ప్రాంత సమస్యలు తెలిసినవారు, మన మధ్య నివసించేవారు, మనకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేవారు, ప్రజల కోసం అధికారులను ప్రశ్నించే ధైర్యం ఉన్నవారే నిజమైన ప్రజాప్రతినిధులు. కాబట్టి ఐదో తేదీన జరగబోయే ఎన్నికల్లో పార్టీలు, కులాలు, వ్యక్తిగత సంబంధాలకు అతీతంగా అభ్యర్థుల వ్యక్తిత్వం, నిబద్ధత, ప్రజాసేవా చరిత్ర, విశ్వసనీయతను పరిశీలించి ఓటు వేయాలని డాక్టర్ సిపాన గుణవతి ప్రజలకు పిలుపునిచ్చారు.


బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,39,370 10gms
22 kt ₹ 1,27,750 10gms
SILVER ₹ 1,86,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

-రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి.



తెహెల్కా న్యూస్ భువనగిరి 2-11-2026

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూఅదనపు కలెక్టర్ వెంకా రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మతో కలిసి వివి ధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చి న 158 అర్జీ లను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పు డు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 102, హౌసింగ్ 12,ఉపాధి కల్పన 7, ఎస్సీ కార్పొరేషన్ 5, గ్రామీణ అభివృద్ధి శాఖ 4,సర్వే ల్యాండ్స్ 4, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 4, మండల పరిషత్ 3, విద్య 2, వైద్య ఆరోగ్య 2,మున్సిపాలిటీ2, పంచాయతీ 2, మైన్స్, విద్యుత్, సివిల్ సప్లై,పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి,ఈ.డి.ఎం,వ్యవసా య, సంక్షేమ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణా రెడ్డి,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగి రెడ్డి,డిప్యూటీ కలెక్టర్ సాత్విక్,జెడ్పీ సీఈఓ శోభారాణి డి.పి.ఓ శ్రీనివాస్ రెడ్డి,వివిధ శాఖ ల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చేస్తాను

-మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.



తెహెల్కా న్యూస్ భువనగిరి 2-11-2026

భువనగిరి పట్టణం 30వ వార్డు పహాడినగర్లో మున్సిపల్ కౌన్సి లర్ Md. లయిక్ అహ్మద్ ఆధ్వ ర్యంలో 3 నూతన బోర్లను మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి వాణి రవికుమార్ చేతుల మీదు గా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ.. శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో పట్టణం లోఎక్కడా మంచినీటి సమస్య లేకుండా చేస్తామని, ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడాలని కోరారు.కౌన్సిలర్ వీఎ. లయిక్ అహ్మద్ మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్యే వార్డుకు వచ్చి నప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఈ బోర్లను మంజూరు చేయించ డం జరిగిందని,వార్డు ప్రజల పక్షా న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో,మున్సిప ల్ చైర్మన్,వైస్ చైర్మన్, కమీషనర్ సహాయంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్ మాట్లాడుతూ. పహాడి నగర్ లో చాలా కాలంగా ఉన్న మంచినీటి సమస్యను తీర్చడా నికి కౌన్సిలర్ లయిక్ అహ్మద్ ఎంతో కృషి చేస్తున్నారనిఅభినం దించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ కె. చంద్రప్రకాశ్ రెడ్డి, మున్సిపల్ DEE,AEE, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఎండి షరీఫ్,Md. జబ్బార్,ఎం.డి.కామి ల్,ఎం .డి.సల్మాన్ ఖాన్,వస్తువు ల సాయి,వాటర్ సప్లై లైన్ మెన్ జి.ప్రతాప్ తదితరులు పాల్గొ న్నారు.

అమిత్ షా, పాదయాత్రకు నాగోల్ నుంచి భారీగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు

ఎల్బీనగర్,నవంబర్ 02, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ప్రజాతీర్పును గౌరవించడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం, రాజ్యాంగబద్ధమైన సంస్థల గౌరవాన్ని కాపాడడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మహా పాద యాత్రలో నాగోల్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్య కర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మహా పాదయాత్రకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో భాగంగా నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొ రేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఆధ్వర్య ంలో నాగోల్ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళా కార్య కర్తలు మహా పాదయాత్రలో పాల్గొనేందుకు తరలివె ళ్లారు. ఈ సందర్భంగా చింతల అరుణ సురేందర్ యాదవ్ బీజేపీ పార్టీ జెండాను ఊపి మహా పాద యాత్రకు వెళ్లే కార్యకర్తల బృందాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ జెండాలు నినాదాలు చేస్తూ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు బయలుదేరారు. సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ, ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజా తీర్పు అత్యంత కీలక మని, రాజ్యాంగబద్ధమైన సంస్థల పట్ల గౌరవం, ప్రజాస్వా మ్య విలువల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ అంశాలపై బీజేపీ చేపట్టిన మహా పాదయాత్రలో నాగోల్ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు భాగ స్వాములు కావడం సంతో షకరమని తెలిపారు. పార్టీ సిద్ధాం తాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగు తున్నారని, పార్టీ కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకె ళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో నాగోల్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యక ర్తలు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా నాయకులు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా ఎర్రబెల్లి సతీష్ రావు జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 2

శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు జన్మదిన వేడుకలు ఎల్లమబండ లోని గోధా కృష్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో శేరిలిం గంపల్లి ఇన్చార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు మరియు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ స్పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని సతీష్ తో కేక్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ కార్పొరేటర్లు రంగారావు, సాయి బాబా, జూపల్లి సత్య నారాయణ, నవతా రెడ్డి, కొలుకుల జగన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పెద్ద భాస్కర్ రావు, కోమల్ల శ్రీని వాస్ రెడ్డి, రవి యాదవ్, రాయల కార్తీక్, శ్రీనివాస్ గౌడ్, పర్నంది శ్రీకాంత్, సుబ్బరాజు, కిరణ్ యాదవ్, శ్రీకాంత్, గోపరాజు శ్రీనివాస్, రోజా దేవి, పురు షోత్తం, రామ ప్రభు, వాళ హరీష్ రావు, అనిల్ రెడ్డి, అల్లా ఉద్దీన్ పటేల్, రాగం హరిశంకర్ యాదవ్, రామ కృష్ణ గౌడ్, దేశినేని త్రివేణి, తెలంగాణ సాయి, సురభి రమేష్, నిరంజన్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి కళ్యాణ్, రాములు గౌడ్, సాయి గౌడ్, వీరేష్, మాధవ రెడ్డి, సురేష్, కేబుల్ సాయి, జూపల్లి జనార్దన్, నాగేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, సమ్మద్, ఖాజా, ముస్తఫా, వెంకట్, పాండు, నాగభూషణం, కన్నప్ప రాజు, మున్నీర్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు డివిజన్ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సతీష్ రావు గని ఆశీర్వదించారు.



చింతలకుంటలో సులభ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించిన -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్,నవంబర్ 02 తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

చింతలకుంట ఎల్‌పీటీ మార్కెట్ సర్వీస్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ ఏర్పాటు చేస్తున్న బస్ స్టాప్ వద్ద సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం రెండుసార్లు తప్పనిసరిగా శుభ్రం చేయాచే విధంగా పలు చర్యలు తిసుకోవాలని అధికారులను ఆదేశించారు.పరిసర ప్రాంతాల్లో దుర్వాసన రాకుండా ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా సర్వీస్ రోడ్డుపై ప్రతిరోజూ తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో స్థానిక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను పిలిపించి, ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించి వాహనదారులకు,ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పక్కనే ఉన్న సింధూర్ ఎన్‌క్లేవ్ కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కలిసి తమ కాలనీలోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా రహదారి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నాగోల్‌లో ఇద్దరు చిన్నారులు అదృశ్యం

-సీసీ కెమెరాల ద్వారా చిన్నారుల ఆచూకీ కోసం జల్లెడ పడుతున్నామన్న -- నాగోల్ సిఐ మక్బుల్ జాని.




నాగోల్,నవంబర్ 02, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీలో ఇద్దరు చిన్నారులు అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. సాయిరాం నగర్ కాలనీ, రోడ్ నంబర్ 3కు చెందిన మొగిలి శిరీష (28) తన ఇద్దరు కుమారులు వరుణ్ తేజ్ (8), మహేష్ (6) కనిపించడం లేదంటూ నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే, వరుణ్ తేజ్ నాలుగో తరగతి, మహేష్ రెండో తరగతి నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఈ నెల 31వ తేదీ ఉదయం తల్లి పనికి వెళ్లి రాత్రి సుమారు 9:30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది. ఇంట్లో పిల్లలు కనిపించకపోవడంతో తొలుత పాఠశాలకు వెళ్లి ఉంటారని భావించింది. అనంతరం పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను విచారించగా, ఆ రోజు ఇద్దరు చిన్నారులు పాఠశాలకు రాలేదని తెలిపారు.దీంతో ఆందోళనకు గురైన తల్లి వెంటనే నాగోల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు ఫిర్యాదు స్వీకరించి, సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నామన్న నాగోల్ సిఐ మక్బుల్ జాని స్థానికంగా ఉండే సాయిరాం నగర్ చెరువులో ఆడుకుంటూ అందుకులోకి వెళ్లారా అనే అనుమానం ఉందని అన్న నాగోల్ సి.ఐ మక్బూల్ జానీ హైడ్రా బృందంతో చెరువు లో గాలిస్తామని వెల్లడి..ఇద్దరు చిన్నారుల ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంల

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 2



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, కోఆర్డినేటర్ సతీష్ అరోరా సలహాలతో, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా 221 ఓట్ల నమోదు వివరాలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఒక అలవాటుగా మాదకద్రవ్యాలు అమ్మే వ్యక్తిపై నివారణ నిర్బంధ చట్టం (పీడీ యాక్ట్) ప్రయోగించబడింది

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్కా న్యూస్

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ డా. ఎం. రమేష్, సచిన్ గంగారామ్ మారుతి చవాన్ అనే అలవాటుగా మాదకద్రవ్యాలు అమ్మే వ్యక్తిపై నివారణ నిర్బంధ (పీడీ) చట్టాన్ని ప్రయోగించారు. అతడిని "మాదక ద్రవ్యాల నేరస్థుడు"గా పరిగణించి, భవిష్యత్తులో ఇటువంటి హానికరమైన కార్యకలాపాలకు పాల్పడకుండా నిరోధించే ఉద్దేశ్యంతో నిర్బంధించాలని ఆదేశించారు. నిర్బంధంలో ఉన్న వ్యక్తి మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్‌కు చెందినవాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఇతను మాదకద్రవ్యాల విక్రయ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. ఇతను ఆంధ్ర ప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రాల నుండి భారీ పరిమాణంలో గంజాయిని సేకరించి, దానిని వివిధ ప్రదేశాలకు రవాణా చేసి, తన సహచరులకు మరియు మాదకద్రవ్యాల వినియోగదారులకు అధిక ధరలకు సరఫరా చేసి, అక్రమంగా ధనలాభం పొందుతున్నాడు. 2020 నుండి 2026 మధ్యకాలంలో అతను ఐదు (05) మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులలో పాలుపంచుకున్నాడు. వాటిలో మూడు (03) తెలంగాణలో, ఒకటి (01) మహారాష్ట్రలో మరియు ఒకటి (01) కర్ణాటకలో నమోదయ్యాయి. ఇది అతని అంతర్రాష్ట్ర ప్రమేయాన్ని సూచిస్తుంది. అతను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధితో సహా తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలకు విస్తరించి, గంజాయి సేకరణ, రవాణా మరియు పంపిణీలో పాలుపంచుకునే సహచరులతో ఒక నెట్‌వర్క్‌ను కూడా అభివృద్ధి చేశాడు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా నేరాలలో అతని పునరావృత ప్రమేయాన్ని గంజాయి అక్రమ సేకరణ, రవాణా, పంపిణీ కోసం అతని అంతర్రాష్ట్ర నెట్‌వర్క్‌ను పరిగణ నలోకి తీసుకుని, ఇవి ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పును కలిగిస్తూ, ప్రజా శాంతి భద్రతలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నందున, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అతనిపై పీడీ చట్టంలోని నిబంధనలను ప్రయోగించి, నివారణ నిర్బంధానికి ఆదేశించారు. దీని ప్రకారం, సైబరాబాద్‌లోని పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ ద్వారా అతన్ని మెదక్ జిల్లా, చెర్లపల్లిలోని



సెంట్రల్ జైలులో నిర్బంధించి, ఉంచారు.

-నేరస్థుడి పేరు, చిరునామా:

సచిన్ గంగారాం మారుతీ చవాన్, S/o లేట్ గంగారాం మారుతీ చవాన్, వయస్సు: 36 సంవత్సరాలు, Occ: డ్రగ్ పెడ్లర్, R/o: షోలాపూర్ జిల్లా, మహారాష్ట్ర.

గ్లోబల్ ఫార్మా పార్టనరింగ్ సమ్మిట్ 2026లో శాంక్టమ్ AI సురక్షిత ప్రైవేట్ AI ఆవిష్కరణను ప్రదర్శించింది

హైదరాబాద్, నవంబర్ 2 తెహెల్కా న్యూస్ ;

శాంక్టమ్ AI గ్లోబల్ ఫార్మా పార్టనరింగ్ సమ్మిట్ 2026లో పాల్గొని, ప్రముఖ ఫార్మాస్యూటికల్ నిపుణులు, పరిశ్రమ నిపుణులు మరియు ఆవిష్కర్తలతో సమావేశమైంది. ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు సురక్షితమైన, ప్రైవేట్ మరియు తెలివైన AI పరిష్కారాలను తీసుకురావాలనే తమ దార్శనికతను ఈ బృందం ప్రదర్శించింది. శాంక్టమ్ AI, ఫార్మా సంస్థలు తమ సున్నితమైన వ్యాపార డేటాను సురక్షితంగా మరియు వారి నియంత్రణలో ఉంచుకుంటూనే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకునేలా శక్తినిస్తుంది. దీని పరిష్కారాలు తెలివైన డాక్యుమెంట్ ప్రాసెసింగ్, SOP సహాయం, నాణ్యత నిర్వహణ, కంప్లయన్స్ ఇంటెలిజెన్స్ మరియు తెలివైన నిర్ణయాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. ఎంటర్‌ప్రైజ్-కేంద్రీకృత ప్రైవేట్ AI ద్వారా, శాంక్టమ్ AI డేటా గోప్యత, భద్రత మరియు పాలనకు ప్రాధాన్యతనిస్తూ డిజిటల్ పరివర్తనను వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం ఆలోచనలను పంచుకోవడానికి, పరిశ్రమ సంబంధాలను ఏర్పరచుకోవడానికి



నికి మరియు ఫార్మాలో AI భవిష్యత్తును అన్వేషించడానికి ఒక విలువైన అవకాశాన్ని అందించింది. శాంక్టమ్ AI -- మీ AI. మీ డేటా. మీ నియంత్రణ.

ప్లాట్ అభివృద్ధిలో ఒక నూతన ఆవిష్కరణ: 'ప్లాట్‌ఐక్యూ'ను పరిచయం చేస్తున్నాము

-మరింత తెలివైన ప్రాజెక్ట్ ప్రణాళిక కోసం డేటా ఆధారిత ప్లాట్ అంతర్దృష్టులు, భూమి కొనుగోలుదారులకు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అందిస్తాయి.

హైదరాబాద్ నవంబర్ 2 తెహెల్కా న్యూస్ :

భూసేకరణ, లేఅవుట్ అభివృద్ధి, మరియు నిర్మాణ ప్రాజెక్ట్ ప్రణాళికలో సాంకేతికతను ప్రవేశపెడుతూ, భూమికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే విధానాన్ని మార్చేందుకు రూపొందించిన ఒక సమగ్ర భూ అభివృద్ధి వేదికను ప్లాట్‌ఐక్యూ (PlotIQ) పరిచయం చేసింది. ప్లాట్‌కు ప్రత్యేకమైన డేటాను విశ్లేషించడం ద్వారా, ఈ వేదిక వేగవంతమైన, తెలివైన, మరియు మరింత సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్లాట్‌ఐక్యూ ద్వారా, వినియోగదారులు భూమి సామర్థ్యాన్ని అంచనా వేయడం, ప్రభుత్వ నిబంధనలను ధృవీకరించడం, లేఅవుట్‌లను రూపొందించడం, మరియు ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలను మూల్యాంకనం చేయడం వంటి అనేక రకాల సేవలను ఒకే వేదికపై పొందవచ్చు.

-ముఖ్య లక్షణాలు:

- మీ ప్లాట్‌ను తనిఖీ చేయండి: సెట్‌బ్యాక్‌లు, ఎఫ్‌ఏఆర్ (FAR), అనుమతించదగిన అంతస్తులు, భవనం ఎత్తు, మరియు పార్కింగ్ అవసరాలతో సహా ప్లాట్‌కు ప్రత్యేకమైన అభివృద్ధి పారామితులను త్వరగా విశ్లేషించండి.
- లేఅవుట్ స్టూడియో: వర్తించే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, క్రమపద్ధతిలో అమర్చిన బ్లాక్‌లు మరియు యూనిట్లతో ప్లాట్ లేఅవుట్‌లను ప్లాన్ చేయండి మరియు డిజైన్ చేయండి.
- ప్రాజెక్ట్ టైమ్‌లైన్: ప్రాజెక్ట్ కార్యకలాపాలను వివిధ



దశలుగా విభజించి, మెరుగైన షెడ్యూలింగ్ మరియు సమయ నిర్వహణతో అమలును నిర్వహించండి.
- GIS ఇంటెలిజెన్స్: భౌగోళిక సమాచారం ద్వారా రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు, బఫర్ జోన్‌లు మరియు మాస్టర్ ప్లాన్ పరిమితులను విశ్లేషించండి.
- నిర్మాణ నిర్వహణ: నిర్మాణ ఖర్చులు, బడ్జెట్‌లు,

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా 11.07 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీటి సరఫరా

-రెండో రోజు 124 ట్రిప్పుల ద్వారా 1,107 కిలోలీటర్ల సరఫరా - 79 గ్రీన్ వాటర్ ట్యాంకర్లు - 18 ఎస్టీపీల నుంచి సరఫరా

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ :

తాగునీటి సంరక్షణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జలమండలి ప్రారంభించిన గ్రీన్ వాటర్ ట్యాంకర్ల కార్యక్రమం కొనసాగుతోంది. నవంబర్ 1న జలమండలి 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రెండో రోజైన సోమవారం సాయంత్రం 6:30 గంటల వరకు 79 ట్యాంకర్ల ద్వారా 124 ట్రిప్పులు నిర్వహించి 1,107 కిలోలీటర్ల (11.07 లక్షల లీటర్లు) శుద్ధి చేసిన నీటిని సరఫరా చేశారు. మూడు రీజియన్ల పరిధిలోని 18 ఎస్టీపీల నుంచి ఈ సరఫరా జరిగింది. ప్రభుత్వ అవసరాలకు 609.5 కిలోలీటర్లు, ప్రైవేట్ అవసరాలకు 497.5 కిలోలీటర్లు అందించారు. రీజియన్ల వారీగా:



సైబరాబాద్ రీజియన్‌లో 14 ట్యాంకర్లతో 34 ట్రిప్పుల ద్వారా 505 కిలోలీటర్లు, హైదరాబాద్ రీజియన్‌లో 36 ట్యాంకర్లతో 54 ట్రిప్పుల ద్వారా 295.5 కిలోలీటర్లు, మల్కాజిగిరి రీజియన్‌లో 29 ట్యాంకర్లతో 36 ట్రిప్పుల ద్వారా 306.5 కిలోలీటర్లు సరఫరా చేశారు. నిర్మాణ పనులు, పార్కులు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ వంటి తాగేతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించి మంచినీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే లక్ష్యమని జలమండలి తెలిపింది. రోజువారీ పురోగతిపై ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు పేర్కొంది.

వన్ వార్డు వన్ డే

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 2

కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీ లో " వన్ వార్డు వన్ డే లో బాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మరియు వారి సిబ్బంది పాల్గొని స్థానికంగా నెలకొన్న విషయాలు, సమస్యలు కాలానికి చెందిన భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం మరియు కమిటీ సభ్యులు అలాగే స్థానికంగా ఉన్న కాలని వాసులను అడిగి తెలుసుకోన్నారు. గతములో ఇచ్చిన, హామీలు ప్రస్తుతము ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమంలో పాల్గొని నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొని వాటిని తక్షణం పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రము సమర్పణ చేసిన కాలని వాసులు, అట్టి కార్యక్రమం లో కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రావు, అడ్వైసర్ రత్నా రావు, వెంకటేశ్వర్లు, మూర్తి, బాబు,

నరేష్, వెంకటేష్ యాదవ్, బుచ్చిబాబు, డేవిడ్, రాంబాబు, కృష్ణా, వేణు గోపాల్, రాజు, అమృత, శ్రీనివాస్, లు పాల్గొన్నారు.

బిజినెస్

రెండేళ్లలో మార్కెట్‌లోకి 2000 కొత్త కంపెనీలు..
సెబీ ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు



భారత క్యాపిటల్ మార్కెట్లలోకి రాబోయే రెండేళ్లలో సుమారు 2000 కొత్త కంపెనీలు ప్రవేశించే అవకాశం ఉందని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్మన్ తుహిన్ కాంత పాండే అంచనా వేశారు. భారత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో నెలకొన్న సానుకూల ధోరణి ఈ అంచనాలకు బలం చేకూరుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 189 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయి, రూ. 98,038 కోట్లు సమీకరి ంచాయి. గత ఏడాది ఇదే కాలంలో 186 కంపెనీలు కేవలం రూ. 71,085 కోట్లు మాత్రమే సేకరిం చాయి. ఇటీవలి జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ ద్వారా రూ. 30,213 కోట్లు సమీకరించడం మార్కెట్ ఉత్సా హాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రిఫరెన్షియల్ ఇష్యూలు, క్యూఐపీలతో కలిపి ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 914 కంపెనీలు మొత్తం రూ. 3.15 లక్షల కోట్ల నిధులను సమీకరించాయి. దేశంలోని అనేక మధ్య శ్రేణి కంపెనీలకు ఈక్విటీ మార్కెట్ల ద్వారా నిధులు పొందే సామర్థ్యం ఉందని, అయితే లిస్టింగ్‌కు ముందు ఆర్థిక నివేదికల నాణ్యత, కార్పొరేట్ పాలన వంటి అంశాలను మెరుగు పరచుకోవాలని పాండే సూచించారు. ఈ దిశగా అర్హత ఉన్న కంపెనీలకు అవసరమైన తోడ్పాటును అందించాలని సీఐఐ, ఫిక్కీ వంటి పారిశ్రామిక సంస్థలను సెబీ కోరినట్లు ఆయన తెలిపారు. ఇండిపె ండెంట్ డైరెక్టర్ల పాత్రపై కూడా సెబీ ప్రత్యేక దృష్టి సారించింది.

సార్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ నిర్వహించిన పాదయాత్ర లో పాల్గొన్న అమిత్ షా

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ
నవంబర్ 2

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థ పట్ల ప్రజల్లో అపోహలు కల్పించడం, ఎస్.ఐ.ఆర్. (సార్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన మహా పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ మహా పాదయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా విచ్చేసి, నిజాం కాలేజ్ సమీపంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి మొంజహి మార్కెట్ ఎక్స్ రోడ్ వరకు కొనసాగిన ఈ పాదయాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సం ఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి నియోజ కవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకు లతో కలిసి మహా పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాదయాత్ర సందర్భంగా బీజేపీ నాయకులు ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ, ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధంగా నిర్వ హిస్తున్న విధులు, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచా రాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ ప్రజలకు తమ వాదనలను వివరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థల పై ప్రజలకు నమ్మకం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై ఆధారాలు లేని ఆరో పణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని అన్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని, ఆ పార్టీ ప్రచారంలోని విరుద్ధమైన అంశాలను ప్రజల ముందుంచి ప్రశ్ని ంచారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు బీజేపీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం అరాచకవాదాన్ని అంతం చేద్దాం అనే నినాదంతో సాగిన ఈ మహా పాదయాత్రలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ



శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను, ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నాయని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయడానికి సహకరించిన కేంద్ర నాయకత్వానికి, రాష్ట్ర నాయ కులకు, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలకు, వివిధ సంఘాల ప్రతినిధులకు, పాల్గొన్న ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజాస్వామ్యాన్ని రక్షిం చడమే కాదు తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని సభలో పాల్గొన్న బిజెపి నాయకులు తెలియజేశారు.

ఆహారం లేకున్నా ఇంట్లో బొద్దింకలా?.. అసలు కారణాలు ఇవే!

ఇల్లంతా శుభ్రంగా ఉంచి, ఎక్కడా ఆహార పదార్థాలు కనిపించకుండా జాగ్రత్త పడుతున్నా ఇంట్లో బొద్దింకలు తిరుగుతున్నాయా? ఈ సమస్య చాలామందిని వేధిస్తుంటుంది. కేవలం ఆహారం కోసమే బొద్దింకలు వస్తాయనుకోవడం పొరపాటు. వాటికి అనువైన వాతావరణం, అంటే తేమ, వెచ్చదనం, దాక్కోవడానికి చీకటి ప్రదేశాలు ఉన్నా చాలు, ఇళ్లలోకి సులభంగా వచ్చేస్తాయి. ఆహారంతో సంబంధం లేకుండా బొద్దింకలను ఆకర్షించే కొన్ని సాధారణ గృహోపకరణాలు, పరిస్థితులపై నిపుణులు కీలక విషయాలు వెల్లడిస్తున్నారు.బొద్దింకలు జీవించడానికి నీరు అత్యవసరం. అందువల్ల తడి ఎక్కువగా ఉండే ప్రదేశాలు వాటిని బాగా ఆకర్షిస్తాయి. బాత్రూమ్‌లలో వాడిన తర్వాత తడిగా ఉండే మ్యాట్లు, సింకుల కింద లీకయ్యే పైపులు, సరిగా గాలి, వెలుతురు లేని ప్రదేశాల్లోని తేమ బొద్దింకలకు అనువైన ఆవాసాలుగా మారతాయి. అలాగే, మొక్కలకు ఎక్కువగా నీరు పోయడం వల్ల కుండీల కింద ట్రేలలో నిలిచే నీరు కూడా వాటికి ఓ సురక్షితమైన నీటి వనరుగా ఉపయోగపడుతుంది. ఈ తేమ ఉన్న చోట అవి సులభంగా జీవిస్తూ, సంతానోత్పత్తి చేస్తాయి.దాక్కోవడానికి చీకటిగా, కదలిక లేకుండా ఉండే ప్రదేశాలను బొద్దింకలు ఎక్కువగా ఇష్టపడతాయి. ఇంట్లో మూలన పడేసిన పాత కార్డ్‌బోర్డ్ పెట్టెలు, వార్తాపత్రికలు, మ్యాగజైన్ల కుప్పలు వాటికి సురక్షితమైన నివాసాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా, కార్డ్‌బోర్డ్ పెట్టెల మడతల్లో, కాగితాల మధ్య ఉండే చీకటి, వెచ్చని ప్రదేశాల్లో అవి గుడ్లు పెట్టి తమ సంతతిని వేగంగా పెంచుకుంటాయి. కాబట్టి బొద్దింకల నివారణకు ఆహార పదార్థాలను



మూసి ఉంచడంతో పాటు మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ఇంట్లో ఎక్కడా నీటి లీకులు లేకుండా చూసుకోవడం, బాత్రూమ్, సింకుల కింద ప్రాంతాలను పొడిగా ఉంచడం చాలా ముఖ్యం. అనవసరమైన కార్డ్‌బోర్డ్ పెట్టెలు, పాత పేపర్ల వంటి వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలి. ఇంటికి గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా చూసుకోవడం ద్వారా బొద్దింకల బెడదను చాలావరకు తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

భువనేశ్వర్‌ను ఆడించి తప్పుచేశారు: సెలక్టర్లపై ఇర్ఫాన్ పఠాన్ ఫైర్

న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను ఎంపిక చేయడాన్ని టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తప్పుబట్టాడు. అతడిని ఎంపిక చేయడం 'పొరపాటు'గా అభివర్ణించాడు. టీ20 ప్రపంచకప్ ఇంకా చాలా దూరంలో ఉన్నప్పుడు, ఈ ఎంపిక వ్యూహాత్మకంగా సరైనది కాదని స్పష్టం చేశాడు. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో భువనేశ్వర్ కుమార్ జట్టులోకి పునరాగమనం చేశాడు. అయితే, ఈ సిరీస్‌లో అతడు పెద్దగా రాణించలేకపోయాడు. ఆడిన నాలుగు మ్యాచ్‌లలో కేవలం ఒకే వికెట్ తీసి, 180 పరుగులు సమర్పించుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత్ తొలి మూడు మ్యాచ్‌లు గెలిచి, చివరి రెండు మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్‌లో ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ.. "నా అభిప్రాయం ప్రకారం, సెలక్టర్లు ఎక్కడ తప్పు చేశారంటే భువనేశ్వర్ కుమార్‌ను ఈ సిరీస్‌లో ఆడించడం ద్వారానే. భువనేశ్వర్ మంచి బౌలర్, సీనియర్ ఆటగాడు అనడంలో సందేహం లేదు. కానీ, టీ20 ప్రపంచకప్ దరిదాపుల్లో లేనప్పుడు అతడిని ఇక్కడ ఆడించడం ప్రశ్నించాల్సిన విషయమే" అన్నాడు. "అతడి స్థానంలో ఒక యువ ఫాస్ట్ బౌలర్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది. మయాంక్ యాదవ్ అన్ని మ్యాచ్‌లు ఆడి ఉంటే విలువైన అనుభవం సంపాదించేవాడు. ప్రిన్స్ యాదవ్‌కు కూడా అవకాశం దక్కేది. న్యూజిలాండ్ గడ్డపై యువ పేసర్లకు అనుభవం అందించే సువర్ణావకాశాన్ని



సెలక్టర్లు చేజార్చుకున్నారు" అని పఠాన్ విశ్లేషించాడు. అయితే, తన విమర్శ భువనేశ్వర్ సామర్థ్యంపై కాదని, కేవలం సెలక్షన్ వ్యూహంపైనే అని పఠాన్ స్పష్టం చేశాడు. "36 ఏళ్ల భువనేశ్వర్‌ను రాబోయే 50 ఓవర్ల ప్రపంచకప్‌కు సిద్ధం చేసి ఉంటే అర్థం ఉండేది. కానీ, భవిష్యత్ టీ20 ప్రపంచకప్‌నకు దృష్టి సారించాల్సిన సమయంలో, యువ బౌలర్లను తీర్చిదిద్దడంపై దృష్టి పెట్టాలి" అని పేర్కొన్నాడు.

న్యూజిలాండ్ వీధుల్లో సామాన్యుల్లా భారత క్రికెటర్లు

భారత క్రికెట్ స్టార్లకు స్వదేశంలో ఉండే ఆదరణ, అభిమానం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారు బయటకు వస్తే చాలు, అభిమానులు చుట్టుముడతారు. అయితే, విదేశీ పర్యటనల్లో మాత్రం వారికి పూర్తి భిన్నమైన అనుభవం ఎదురవుతుంది. తాజాగా టీమిండియా ఆటగాళ్లు రోహిత్ శర్మ, కుల్దీప్ యాదవ్ విషయంలో ఇదే జరిగింది. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ప్రారం భానికి ముందు రోహిత్ శర్మ, కుల్దీప్ ఆక్లాండ్ వీధుల్లో సరదాగా షికారు చేస్తూ కనిపించారు. సాధారణ దుస్తుల్లో సెక్యూరిటీ సిబ్బందితో కలిసి మాట్లాడుకుంటూ నడుస్తున్న వీరిని స్థానికులు ఎవరూ గుర్తుపట్టినట్లు కనిపించలేదు. ఎలాంటి హడావుడి లేకుండా, పూర్తి స్వేచ్ఛగా వారు తమ సమయాన్ని ఆస్వాదించారు. ఇందుకు సంబంది ంచిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడి యాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన అభిమానులు.. విదేశాల్లో భారత క్రికెటర్లకు లభించే ప్రశాంతత, వ్యక్తిగత స్వేచ్ఛపై చర్చిం



చుకుంటున్నారు. కాగా, ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం రోహిత్ శర్మ గత వారమే న్యూజి లాండ్ చేరుకున్నాడు. ఇక కుల్దీప్ యాదవ్ ఇప్పటికే అక్కడ ముగిసిన టీ20 సిరీస్‌లో జట్టులో ఉన్నప్పటికీ, ఆడే అవకాశం రాలేదు. కనీసం వన్డే సిరీస్‌లోనైనా తుది జట్టులో చోటు దక్కించు కోవాలని ఆశిస్తున్నాడు.

స్పోర్ట్స్

యువ సంచలనాన్ని నిరుత్సాహపరుస్తున్నారు: టీమిండియాపై శ్రీకాంత్ అసంతృప్తి




టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అవకాశాలు కల్పించకపోవడంపై భారత మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని టీమ్ మేనేజ్‌మెంట్ వైఖరిని తప్పుబట్టాడు. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి టీ20లో వైభవ్‌ను పక్కన పెట్టడాన్ని ప్రశ్నిస్తూ, యాజమాన్యంపై విమ ర్శలు గుప్పించాడు."వైభవ్ సూర్యవంశీకి వరుసగా అవకాశాలు ఇవ్వండి. ముగ్గురు ఓపెనర్లకు ఓ స్పష్టత ఇవ్వండి. మీలో ఒకరు మూడు మ్యాచ్‌లు ఆడతారు, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో మరొకరికి అవకాశం ఇస్తామని చెప్పండి. అలా కాకుండా వైభవ్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడం సరికాదు. ఐర్లాండ్‌తో జరిగిన ఆ రెండు మ్యాచ్‌ల్లోనే ఆడించాల్సింది. అక్కడే తప్పు చేశారు. ఆ తర్వాత భారత్‌కు వచ్చిన వెస్టిండీస్ జట్టుపై కూడా వైభవ్‌కు అవకాశం ఇవ్వలేదు. ఆ బౌలింగ్ దళంపై ఈ వయసులో నేను కూడా పరుగులు చేయగలను" అని ఘాటుగా వ్యాఖ్యా నించాడు.యువ ఆటగాళ్లను ప్రోత్సహించాల్సింది పోయి నిరుత్సా హపరుస్తున్నారని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశాడు. "ఆ కుర్రాడికి అవకాశం ఇచ్చి తీర్చిదిద్దండి. వెస్టిండీస్ సిరీస్‌లో వైభవ్‌కు ఎందుకు అవకాశం ఇవ్వలేదో చెప్పాలి. వైభవ్ సూర్యవంశీ అన్ని ఫార్మాట్లలో ఆడగలడు. అతడికి వన్డే జట్టులోనూ చోటు ఇవ్వాలి. ఆ కుర్రాడిలో అపారమైన ప్రతిభ ఉంది" అని వివరించాడు. అభిషేక్ శర్మ, వైభవ్ ఓపెనింగ్ చేసి ఉంటే ప్రత్యర్థి జట్టుకు బౌలింగ్ వ్యూహాలు రచించడం కష్టమయ్యేదని అభిప్రాయపడ్డాడు.

షరతులు లేకుండా క్షమాపణ చెప్పాల్సిందే: నటుడు ఇమ్రాన్‌పై హైకోర్టు ఆగ్రహం

బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ ఖాన్‌పై బాంబే హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెలలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నందుకు అధికారులు తనకు జారీ చేసిన 'లీవ్ ఇండియా' నోటీసును సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. కేవలం అఫిడవిట్ దాఖలు చేస్తే సరిపోదని, షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.విచారణ సందర్భంగా, "ఒకవేళ భారత పౌరులు విదేశాల్లో ఇలాంటి చర్యకు పాల్పడితే, మరుసటి ఫ్లైట్‌కే వారిని భారత్‌కు పంపించేవారు" అని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. "ఇన్ని సంవత్సరాలుగా భారత్‌లో నివసిస్తున్న మీరు ఎప్పుడూ నిరసనల్లో పాల్గొనలేదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఎందుకు పాల్గొన్నారు?" అని ఇమ్రాన్‌ను ప్రశ్నించింది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ూజ×) నిబంధనలను ఉల్లంఘించవద్దని హెచ్చరించింది.ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఖీ=ూా) తరఫున సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఇమ్రాన్ ఖాన్ అమెరికా పౌరుడని, ఓసీఐ కార్డు హోల్డర్‌గా ఆయన హక్కులు పరిమితమని తెలిపారు. భారత పౌరులతో సమానంగా నిరసనల్లో పాల్గొనే హక్కు ఆయనకు లేదని వాదించారు. "ఇమ్రాన్‌కు ప్రజల్లో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. నిరసన ఉద్దేశం తెలిసి కూడా ఆయన అందులో పాల్గొన్నారు" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఇమ్రాన్ ఖాన్ తరఫు న్యాయవాది స్పందిస్తూ, నిరసన నిర్వాహకులతో అతడికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ భారత్ లోనే ఉండేందుకు అనుమతించాలని కోరుతూ, ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేస్తామని ప్రతిపాదించారు. అయితే, కోర్టు మాత్రం క్షమాపణకే మొగ్గు చూపాలని సూచించింది.



రూ.800 కోట్ల క్లబ్‌లోకి 'జైలర్ 2' కోలీవుడ్‌లో రజనీకాంత్ సరికొత్త రికార్డ్!



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 18 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 800 కోట్ల వసూళ్ల మార్క్‌ను దాటిన తొలి తమిళ చిత్రంగా ఈ సినిమా రికార్డు నెలకొల్పింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో అక్టోబర్ 15న విడుదలైన ఈ యాక్షన్ కామెడీ సీక్వెల్, వసూళ్లలో తన జోరును కొనసాగిస్తోంది. ప్రముఖ ట్రేడ్ ట్రాకర్ 'సాక్‌నిల్క్' వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 18వ రోజు నాటికి ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 808 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో దేశీయంగా రూ. 456 కోట్ల నెట్ (సుమారు రూ. 534 కోట్ల గ్రాస్) రాబట్టగా, విదేశాల్లో రూ. 273-274 కోట్ల వరకు వసూళ్లు సాధించింది. 18వ రోజైన ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 11.2 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం. ఈ భారీ వసూళ్లతో 'జైలర్ 2' తమిళ చిత్ర పరిశ్రమలో మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది. రజనీకాంత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన '2.0' చిత్రం లైఫ్ టైమ్ కలెక్షన్లను కూడా ఇది అధిగమించింది. అంతేకాకుండా 'పీకే', 'ఛావా' వంటి చిత్రాల మొత్తం వసూళ్లను కూడా దాటి 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ వారం చివర్లో 'రామాయణ' వంటి భారీ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో 'జైలర్ 2' వసూళ్ల వేగం కొంత తగ్గే అవకాశం ఉంది.

ప్రేమలో దారుణంగా మోసపోయా: రెజీనా కసాండ్రా



విభిన్నమైన పాత్రలతో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రెజీనా కసాండ్రా... తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సంచలన విషయాలు వెల్లడించారు. గతంలో తాను ప్రేమలో దారుణంగా మోసపోయానని, ఆ కారణంగా తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని ఆమె తెలిపారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో నటించిన 'మూకుత్తి అమ్మన్ 2' (తెలుగులో 'మహాశక్తి') చిత్ర ప్రచార కార్యక్రమాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ... "2020లో నా జీవితంలో ఊహించని ఘటన జరిగింది. నేను ప్రేమించిన వ్యక్తి నన్ను మోసం చేయడంతో ఆ బంధం ముగిసిపోయింది. ఆ పరిణామం నన్ను మానసికంగా కుంగదీసింది. చాలా కాలం డిప్రెషన్‌తో బాధపడ్డాను. ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది" అని రెజీనా భావోద్వేగానికి గురయ్యారు. ఈ కష్ట కాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో సహాయపడిందని ఆమె అన్నారు. "ఇతరుల నుంచి ప్రేమను ఆశించే ముందు, మనల్ని మనం ప్రేమించుకోవడం చాలా ముఖ్యం" అని పేర్కొన్నారు. యువతులు లైంగిక వేధింపులు వంటి చేదు అనుభవాలు ఎదుర్కొన్నప్పుడు తమను తాము నిందించుకోవద్దని సూచించారు. బాధను మనసులో దాచుకోకుండా, నమ్మకమైన వారితో పంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సలహా ఇచ్చారు.

రాప్తాడు ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది.. మంచు మనోజ్ భావోద్వేగ పోస్ట్

అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినులపై జరిగిన దాడి తనను తీవ్రంగా కలచివేసిందని సినీ నటుడు మంచు మనోజ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఓ తండ్రిగా ఈ ఘటన తనను ఎంతో బాధించిందని పేర్కొన్నాడు. బాధిత బాలికలు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపాడు. ఈ మేరకు అతడు ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించాడు. బాధితురాలిని కాపాడేందుకు ప్రయత్నించిన మరో బాలిక ధైర్యాన్ని మనోజ్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. స్నేహితురాలిని రక్షించేం దుకు ముందుకొచ్చిన ఆ చిన్నారి అసాధారణ సాహసం చేసిందని కొనియాడాడు. ఆమెకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని పేర్కొన్నాడు. బాలికలకు ప్రాణాపాయ స్థితిలో చికిత్స అందిస్తున్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపాడు. మెరుగైన వైద్యం కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేసి, తరలింపు ప్రక్రియను సమన్వయం చేసిన ఏపీ ప్రభుత్వం, పోలీసు, వైద్య బృందాలను అభినందించాడు. ఈ ఘటనతో ప్రభావితమైన విద్యార్థులకు 20 మంది మానసిక ఆరోగ్య కౌన్సెలర్లను నియమించడం సంతోషకరమని మనోజ్ అన్నాడు. బాధిత విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, కుటుంబాలకు కూడా నిరంతర మానసిక సహకారం అందించాలని కోరాడు.మహిళలను వస్తువులుగా చూడటం, సరదా పేరుతో కించపరచడం సమాజంలో ప్రమాదకర ఆలోచనలకు దారితీస్తుందని మనోజ్ అభిప్రాయపడ్డాడు. వేధింపులు, హింసకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉండాలని అన్నాడు. మహిళల పట్ల గౌరవం ఇంటి నుంచే మొదలవుతుందని, పిల్లలు పెద్దలను చూసే నేర్చుకుంటారని పేర్కొన్నాడు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే మహిళలకు సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని పిలుపునిచ్చాడు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com